క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

నిజాంపేట్: రోడ్డు విస్తరణ పనుల నేపథ్యంలో శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని భౌరంపేట్ ఏఈ సాయికిరణ్ ఓ ప్రకటనలో తెలిపారు. 11కేవీ బాలాజీ ఫీడర్ పరిధిలో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు శంభీపూర్, మహేశ్వరం గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

కాంగ్రెస్‌కు ఓటేస్తే టీడీపీకి వేసినట్లే...

వైఎస్సార్‌టీపీ నేత దేశిరెడ్డి సురేష్‌రెడ్డి

కుత్బుల్లాపూర్: రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే టీడీపీకి వేసినట్లేనని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ వైఎస్సార్‌టీపీ కోఆర్డినేటర్ దేశిరెడ్డి సురేష్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. అవినీతి కేసులో చంద్రబాబు అరెస్ట్ అయితే ఆంధ్రలో నిరసన తెలిపేవారు లేక హైదరాబాద్‌లో పెయిడ్ ఉద్యోగులతో నిరసనలు చేయిస్తున్నారని అన్నారు. ఇది ఏమిటని నిలదీస్తే రేవంత్‌రెడ్డి తన బాస్‌కి అండగా మాట్లాడుతున్నారు విమర్శించారు. రేవంత్‌రెడ్డి కాంగ్రెస్‌ని తెలంగాణలో ఖతం చేయాలని కంకణం కట్టుకునితన బాస్ సహకారంతో టీపీసీసీ అధ్యక్ష పదవి పొందారని తెలిపారు. ఓటుకు నోటు ఇష్యూ అడ్డంగా దొరికిన రేవంత్‌రెడ్డి సత్యమంతుడిలా తన బాస్‌కి వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌టీపీ ఒంటరిగా బరిలో దిగి అధికార , ప్రతిపక్షాలకు ముచ్చెమటలు పట్టించటం ఖాయమన్నారు. వైఎస్సార్‌టీపీ అభ్యర్థిగా కుత్బుల్లాపూర్‌లో తాను అక్టోబర్ మొదటి వారంలో ప్రచారాన్ని ప్రారంభిస్తానని తెలిపారు. మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న నియోజకవర్గాల్లో వైఎస్సార్ టీపీ జెండాలు రెపరెపలాడేలా కృషి చేస్తానని పేర్కొన్నారు.

ఘనంగా భగత్‌సింగ్ జయంతి



గాజులరామారంలో భగత్‌సింగ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న కొలన్ హన్మంతరెడ్డి

కుత్బుల్లాపూర్: దేశ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను తృణప్రాయంగా పెట్టిన మహనీయుడు భగత్‌సింగ్ అని టీపీసీసీ ప్రతినిధి కొలన్ హన్మంతరెడ్డి అన్నారు. గురువారం భగత్‌సింగ్ జయంతిని పురస్కరించుకుని గాజులరామారంలోని ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా హన్మంతరెడ్డి మాట్లాడుతూ.. బ్రిటీషర్ల దాస్య శృంఖలాల నుంచి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చేందుకు భగత్‌సింగ్ 14 ఏళ్ల వయసులో ఉద్యమంలో చేరారన్నారు. 23 ఏళ్లకే దేశంకోసం ప్రాణాలర్పించారని గుర్తు చేశారు. ఆయన అడుగు జాడల్లో నేటి యువత నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అవిజె జేమ్స్, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, పండారి, శ్రీధర్ రెడ్డి, ఎండీ. లాయక్, అజయ్, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఆల్విన్‌కాలనీ: శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను గురువారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పంపిణీ చేశారు. మొత్తం 9 లక్షల 21వేల రూపాయల చెక్కులను అందజేశామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, లక్ష్మీనారాయణ, మిర్యాల రాఘవరావు, జంగంగౌడ్, దొడ్ల రామకృష్ణగౌడ్, జిల్లా గణేష్, ఎండీ ఇబ్రహీం, కాశీనాథ్‌యాదవ్, శ్రీధర్‌రెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ ఒడికి గణపయ్య

కుత్బుల్లాపూర్: ఒక పక్క గణేశ్ మండపాల వద్ద పూజలు... మరో పక్క లడ్డూ వేలం పాటలు, అన్నదానాలు... మరో పక్క నిమజ్జనాలకు తరలి వెళ్తున్న గణేశులతో గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో పండుగ వాతారవరణం నెలకొంది. గణేష్ నిమజ్జనాల్లో భాగంగా నియోజకవర్గ పరిధిలో సూరారం కట్టమైసమ్మ చెరువు, వెన్నెలగడ్డ ఎన్నా చెరువు, గాజులరామారం పరికి చెరువు, బాచుపల్లి, ప్రగతినగర్, నిజాంపేట్, దుండిగల్, కొంపల్లి, దూలపల్లి, భౌరంపేట్ ప్రాంతాల్లోని చెరువుల్లో పెద్ద సంఖ్యలో గణనాథులను నిమజ్జనం చేశారు. కుటుంబ సమేతంగా పిల్లాపాపలతో చెరువులకు వద్దకు భక్తులు చేరుకున్నారు.

- సందర్భంగా పలువురు భక్తులు నిమజ్జనానికి వచ్చిన వారికి తాగునీటిని, అల్పాహారాన్ని అందజేశారు. కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ మమత జంటసర్కిళ్ల పరిధిలోని చెరువులను సందర్శించి నిమజ్జనాలు సజావుగా కొనసాగేలా చర్యలు తీసుకున్నారు. కుత్బుల్లాపూర్ జలమండలి అధికారులు ఆధ్వర్యంలో సూరారం మల్లారెడ్డి ఆస్పత్రి వద్ద భక్తులకు తాగునీటి ప్యాకెట్లను అందజేశారు. ఇంజినీరింగ్, పారిశుద్ధ్యం , విద్యుత్ ఇలా అన్ని విభాగాల అధికారుల సమన్వంతో పని చేసి నిమజ్జనాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ఏర్పాట్లను పర్యవేక్షించారు.



మల్లంపేట్‌లో ప్రభుత్వ విప్ శంభీపూర్ రాజును సత్కరించిన ఉత్సవ కమిటీ సభ్యులు

దీసీఎంపై వినాయకుడితో చిన్నారులు





నిమజ్జన ఏర్పాట్లపై బాలానగర్ ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులతో మాట్లాడుతున్న జెడ్‌సీ మమత



అన్నదానంలో పాల్గొన్న కార్మిక నేత ముద్దాపురం మదన్‌గౌడ్



నిజాంపేట్‌లో గణనాథుడిని నిమజ్జనానికి తరలిస్తున్న భక్తులు



అయోధ్యనగర్‌లో వినాయక మండపం వద్ద పూజల్లో పాల్గొన్న బస్తీ వాసులు



నిమజ్జనానికి తరలిస్తున్న వినాయకుడి వద్ద యువకులు



చెరుకుపల్లి కాలనీలో వినాయక పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్



వెన్నెలగడ్డ ఎన్నా చెరువు వద్ద భక్తులకు కిచిడీ, స్వీట్లు అందజేస్తున్న దృశ్యం



చిట్టి గణపతులతో నిమజ్జనానికి తరలివచ్చిన చిన్నారులు



ఇందిరాగాంధీనగర్‌లోని వాయుపుత్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో



కుటుంబ సమేతంగా నిమజ్జనానికి గణనాథుడిని తీసుకెళ్తూ..



సాంప్రదాయ దుస్తులు ధరించి గొడుగు నీడన గణేషుడిని తీసుకెళ్తూ...



నిజాంపేట్‌లో జరిగిన పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద్



భగత్‌సింగ్‌నగర్‌లో భక్తులకు భగవద్గీత పుస్తకం అందజేస్తున్న హనుమాన్ అసోసియేషన్ సభ్యులు



వినాయకుడిని నిమజ్జనానికి తీసుకెళ్తున్న మహిళ



మల్లారెడ్డి ఆస్పత్రి వద్ద తాగునీటి ప్యాకెట్లతో జీఎం శ్రీధర్‌రెడ్డి, మేనేజర్లు శివప్రసాద్, అనూష



బౌరంపేట్‌లో పూజల్లో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి, నాయకులు

లడ్డూ వేలం



నిజాంపేట్‌లో రూ.4.74 లక్షలకు లడ్డూను దక్కించుకున్న కొలన్ రాజశేఖర్‌రెడ్డి



సాయి గణేశ్ లడ్డూను రూ.2,12,500కు దక్కించుకున్న వీరేశం, లలిత దంపతులు



ఉడ్స్‌కాలనీలో రూ.71,117 కు లడ్డూను దక్కించుకున్న భిక్షపతి



వైష్ణవి ఎన్‌క్లేవ్‌లో రూ.60,001కు లడ్డూను సొంతం చేసుకున్న సహక్రిత్



ఎస్ఆర్ నాయక్‌నగర్‌లో రూ.3.60లక్షలకు లడ్డూను సొంతం చేసుకున్న నవ్యకాంత్



గణేశ్ పూజల్లో పాల్గొన్న జీడిమెట్ల సీఐ ప్రశాంత్



పోలీస్ బందోబస్తు మధ్య గణనాథులను తరలిస్తూ..

నిమజ్జనం ప్రశాంతం

కుత్బుల్లాపూర్: గణేష్ నిమజ్జనాలు ప్రశాంతంగా జరగడంతో పోలీసులు కీలకంగా వ్యవహరించారు. పలు ప్రాంతాల్లో గణనాథుల ఊరేగింపుగా నిమజ్జనాలకు తరలిస్తున్న క్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.



రావినారాయణరెడ్డినగర్ ఈస్ట్‌లో రూ.1,16,200కు లడ్డూను సొంతం చేసుకున్న రమేష్‌బాబు



స్ఫూర్తినగర్ సాగర్ రెసిడెన్సీలో రూ.1,02,222కు లడ్డూను దక్కించుకున్న బాబురావు, రమా దంపతులు

ప్రమాదకరంగా నాలాలు, కల్వర్టులు



గణేష్ నగర్ నాలా వద్ద కుంగిన మట్టి



దేవమ్మ బస్తీ సమీపంలో ఎస్‌సీటీపీ ఫ్రాంట్ వద్ద



హెచ్ఎంటీ పైప్‌లైన్ రోడ్డులో కల్వర్టును కూల్చి ఇలా..

జగద్గిరిగుట్ట: కుత్బుల్లాపూర్‌లోని పలు ప్రాంతాలలో నాలాలు, కల్వర్టులు ప్రమాదకరంగా మారాయి. ఇటీవలే కురిసిన వానలకు నాలా ప్రక్కన మట్టి కుంగిపోయి ప్రమాదకరంగా మారాయి. అలాగే కాలనీలలో నీరు నిల్చిన సమయంలో తాత్కాలికంగా నాలాలు, కల్వర్టుల వద్ద కూల్చివేసారు. అవి అలానే వదిలేయడంతో ఇటు వాహనాదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

◆ చింతల్ గణేష్‌నగర్ వద్ద కల్పనా సొసైటీలో ఇటీవలే కురిసిన వానలకు నీరు నిల్వడం ఆ నీరు వెళ్లడానికి తాత్కాలికంగా కూల్చివేసారు. అలాగే ఈ నాలా ప్రక్కనే మరో చోట మంగళవారం ఉదయం అనుకోకుండా కుంగిపోయి ప్రమాదకరంగా మారింది.

◆ హెచ్ఎంటీ పైప్‌లైన్ రోడ్డులో ఇటీవలే కురిసిన వానలకు రోడ్డుపై నీరు నిల్చి వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగడంతో రూ.4లక్షలతో నిర్మించిన కల్వర్టును ఓ వైపు కూల్చివేశారు. అది అలానే వదిలేయడం రాత్రి సమయంలో కనిపించక వాహనాదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

◆ జగద్గిరిగుట్ట దేవమ్మ బస్తీ సమీపంలో ఎస్‌సీటీటీ ఫ్రాంట్ వద్ద గల కల్వర్టు పక్కన మట్టి కుంగడం, సమాంతరంగా ఉన్న రోడ్డులో ఆ కల్వర్టు కనిపించకపోవడం ప్రమాదాలకు నిలయంగా మారింది.

◆ ఇప్పటికైనా అధికారులు ఆటువంటి ప్రమాదం జరగక ముందే తగు చర్యలు చేపట్టాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

ప్రజా సంక్షేమమే పరమావధి

• ఎమ్మెల్యే వివేకానంద్

కుత్బుల్లాపూర్: ప్రజా సంక్షేమమే పరమావధిగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. గురువారం గాజులరామారం డివిజన్ పరిధిలో పర్యటించిన ఆయన వివిధ కాలనీల్లో రూ. 11.34 కోట్ల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. శ్రీరామ్‌నగర్‌లో రూ.28 లక్షలు, ఎస్‌సీబీనగర్‌లో రూ.165 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు, ఎన్టీఆర్‌నగర్‌లో రూ.48లక్షలు, ఉమాదేవినగర్, పీఎంరెడ్డినగర్, భవనీనగర్‌లలో రూ.105 లక్షలతో సీసీ రోడ్డు, చంద్రగిరినగర్, అంబేడ్కర్‌నగర్‌లలో రూ.85 లక్షలతో సీసీ రోడ్డు, హెచ్ఏఎల్ కాలనీలో రూ.16 లక్షలతో యూజీడీ, మెట్ కానిగూడ, ఉషోదయకాలనీల్లో రూ.70 లక్షలతో సీసీ రోడ్డు, మారుతీనగర్‌లో రూ.41లక్షలతో యూజీడీ, శారదానగర్‌లో రూ.35.05 లక్షలతో యూజీడీ పనులు ఇలా పలు కాలనీల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.

◆ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... జంట సర్కిళ్ల పరిధిలోని కాలనీలు, బస్తీలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు. సమస్య రహిత కాలనీలు, బస్తీలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు ఉన్నారు.



గాజులరామారం డివిజన్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

ఎమ్మెల్యేకు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం..

◆ గాజులరామారం డివిజన్ బాలయ్యనగర్ సంక్షేమ సంఘం వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే వివేకానంద్‌కు తమ పూర్తి మద్దతు ఇచ్చి గెలిపించుకుంటామని తీర్మానం చేశారు. సదరు తీర్మానం పత్రానని గురువారం స్థానికంగా పర్యటించిన ఎమ్మెల్యే వివేకానంద్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రషీద్ బైగ్, అడ్వకేట్ కమలాకర్, కస్తూరి బాలరాజు, జనరల్ సెక్రటరీ నవాబ్, శ్రీనివాస్ యాదవ్, బాలయ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నగేష్, వైస్ ప్రెసిడెంట్ రవీందర్ రావు, సాయిలు, పార్వతి, గోకుల్ ప్రసాద్, కోశాధికారి గంగారామ్ తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యేకు మద్దతు తెలుపుతూ తీర్మానం కాపీని అందజేస్తున్న బాలయ్యనగర్ సంక్షేమ సంఘం